తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

గురువారం

15 అక్టోబర్ 2026

పేజీలు : 8

Follow :


## ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల పనితీరు మెరుగుపడాలి

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,అక్టోబర్ 14(జనంసాక్షి) :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల పనితీరును మెరుగుపరచాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), సామాజిక ఆరోగ్య కేంద్రాల (సీహెచ్‌సీలు) పనితీరును మెరుగుపరచాలని సూచించారు. మంథని, సుల్తానాబాద్ పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఔట్ పేషెంట్ల సంఖ్య మరింత పెరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీల సంఖ్య తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. దంత వైద్యం, ఆర్థోపెడిక్ చికిత్సలు, ఇతర వైద్య సేవలు, శస్త్రచికిత్సలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ సేవలపై నిరంతరం ప్రచారం నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సర్జరీల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి చికిత్సలు, శస్త్రచికిత్సలు చేయించుకోవాల్సిన అవసరం లేకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పిస్తూ, వైద్య సేవల వినియోగాన్ని పెంచాలని సూచించారు.అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, వైద్య సేవల నాణ్యతను మెరుగుపరుస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన వొడితల ప్రణవ్

**హుజురాబాద్, అక్టోబర్ 14 (జనం సాక్షి) :** పూలను ప్రకృతిగా భావించి పూజించే గొప్ప పండుగ,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించి బతుకునిచ్చే పండుగ బతుకమ్మ అని,ఈ సారి సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లకు సంబంధించి మున్సిపల్ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని బతుకమ్మ సొళ్లలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించారు.బతుకమ్మ నిమజ్జన సమయంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని,శానిటేషన్,పరిసరాల పరిశుభ్రత,లైటింగ్ పై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం: విజయరమణరావు

### రాఘవాపూర్ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ విజయరమణరావు

**పెద్దపల్లి,అక్టోబర్ 14(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ ఆదెపు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాఘవాపూర్ ప్రీమియర్ లీగ్ ను బుధవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి క్రీడాకారులకు జెర్సీలను, బ్యాట్లను అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతరం రాఘవాపూర్ గ్రామంలో దుర్గాభవాని నవరాత్రుల సందర్భంగా అమ్మవారి మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని ప్రభుత్వ విప్ విజయరమణ రావు వడ్డించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, క్రీడాకారులు, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 15, 16 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 జనంసాక్షి:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 15, 16 తేదీలలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు (స్పెషల్ క్యాంపెయిన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (బిఎల్ఓ) తమకు కేటాయించిన నిర్దేశిత ప్రదేశంలో అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటర్లకు అవసరమైన ఫారం-6, ఫారం-7, ఫారం-8లతో పాటు ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన వారు ఫారం-6 ద్వారా, ఓటరు జాబితాలోని పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాలకు ఫారం-7 ద్వారా, ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలు, చిరునామా మార్పు వంటి వాటికి ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ లెవల్ అధికారులతో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు కూడా అందుబాటులో ఉండాలని, ముసాయిదా ఓటరు జాబితాను ఓటర్లు పరిశీలించేందుకు సహకరించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు, అవసరమైన సవరణలు, మార్పులు లేదా కొత్తగా ఓటరు నమోదు కోసం స్పెషల్ క్యాంపెయిన్ రోజుల్లో తమ సమీప పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి

### గర్భిణులకు సకాలంలో వైద్య పరీక్షలు.. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి..

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (జనంసాక్షి) :** హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధుల నివారణ, ముందస్తు గుర్తింపు, వ్యాధి వ్యాప్తి నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంచాలకులు, కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి డా. రాకేష్ గుప్తా సూచించారు. గర్భిణీ స్త్రీలకు నిర్ణీత సమయంలో వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ప్రజల్లో వ్యాధిపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. బుధవారం నిర్వహించిన వీడియో సమావేశంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కలెక్టరేట్‌లోని తన కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, వైద్య పరీక్షల ప్రాధాన్యం, ఆరోగ్య సేవల అందుబాటు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.



**గర్భిణులకు తప్పనిసరిగా పరీక్షలు**

ప్రతి గర్భిణీ స్త్రీకి నిర్ణీత మార్గదర్శకాల ప్రకారం హెచ్ఐవీ, సిఫిలిస్, హెపటైటిస్-బి పరీక్షలు నిర్వహించాలని డా. రాకేష్ గుప్తా సూచించారు. పరీక్షల్లో వ్యాధి నిర్ధారణ అయిన వారికి అవసరమైన కౌన్సెలింగ్‌తో పాటు తగిన వైద్య సేవలు అందించాలని తెలిపారు. పరీక్షల ఫలితాల గోప్యతను కాపాడుతూ, అవసరమైన వారికి తదుపరి పరీక్షలు, చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వ్యాధి వ్యాప్తికి గల కారణాలు, నివారణ మార్గాలు, పరీక్షలు, చికిత్సా సేవలపై ప్రజలకు సరైన సమాచారాన్ని అందించాలని తెలిపారు. హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో ఉన్న అపోహలు, భయాలు, వివక్షను తొలగించేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

వార్తా లోపలి పేజీలో

# బతుకమ్మ సంబరాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలి

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (జనం సాక్షి)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లాలో జిల్లా యువజన, క్రీడల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి వేడుకలను ప్రారంభించిన అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ వివిధ రకాల



రంగురంగుల పూలతో బతుకమ్మ లను అందంగా పేర్చి జరుపుకునే ఈ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని వివరించారు. తరతరాలుగా వస్తున్న సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుంటూ, దాని విశిష్టతను భావితరాలకు తెలియజేయాలని సూచించారు. బతుకమ్మ వంటి పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతోపాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై సాంస్కృతిక చైతన్యాన్ని కలిగిస్తాయని అన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ బద్ధంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ విక్టర్, శిక్షణ కలెక్టర్ రవితేజ, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా మద్య నిషేధ శాఖ అధికారి ముకుంద రెడ్డి, శ్రీధర్ రెడ్డి, దేవేందర్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రంగ వెంకటేశ్వర గౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దామోదర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి

## గర్భిణులకు సకాలంలో వైద్య పరీక్షలు.. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి..

### వైద్య సేవలపై నిరంతర పర్యవేక్షణ

వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు అన్ని సంబంధిత ఆరోగ్య సంస్థల్లో కార్యక్రమాల అమలును పర్యవేక్షించాలని సూచించారు. నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు, చేపట్టిన వైద్య పరీక్షలు, తదుపరి చికిత్స కోసం రోగులను అనుసంధానించిన వివరాలను నమోదు చేసి, నిర్ణీత మార్గదర్శకాల ప్రకారం నివేదికలు సమర్పించాలని తెలిపారు.

### వివక్ష చూపకుండా గౌరవంగా చూడాలి

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అపోహలకు లోనుకాకుండా ప్రజలు సరైన సమాచారాన్ని తెలుసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు. అవసరమైనప్పుడు సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు, కౌన్సెలింగ్, వైద్య సేవలు పొందాలని కోరారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారిని గౌరవప్రదంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# ఖనిలో ఘనంగా దాండియా వేడుకలు

## - వేడుకలను ప్రారంభించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సంధ్యారాణి..

గోదావరిఖని, జనంసాక్షి :

చారుసా దాండియా కార్యక్రమ నిర్వాహకులు జ్ఞాన జ్యోతి ఆధ్వర్యంలో గోదావరిఖని ఆర్సీఓ ఏ క్లబ్‌లో దాండియా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి దాండియా ఆడుతూ సందడి చేశారు. సంప్రదాయ దుస్తులు, సంగీతం, నృత్యాలతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. మహిళలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు భారతీయ సంప్రదాయాలు, సంస్కృతిని భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వేడుకలు మహిళల్లో ఉత్సాహాన్ని నింపుతూ ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గోదావరిఖని ప్రాంతంలో మొదటిసారిగా నిర్వహించినందుకు దాండియా నిర్వాహకులు జ్ఞాన జ్యోతిని ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి అభినందించారు.

ఈ కార్యక్రమంలో సురేష్, శ్రీవాణి, స్రవంతి, బాలకిషన్, రాజ్యలక్ష్మి , శ్రీజ , మౌనిక, మణి, పవన్, తిరుమలేశ్వరి, స్వప్న , ప్రియాంక , మహీ, స్వీటీ, మానస, కార్తీక్, విశాల్ , హర్ష వర్ధన్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.





# జోరుగా కొనసాగిన కోలాటం పూజలు

**బాల్కొండ న్యూస్ 14 అక్టోబర్ (జనం సాక్షి)**

బాల్కొండ లో ఉన్న శ్రీ నిమిషంభ దేవి అమ్మ వారి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా బుధవారం రోజున సోమక్షత్రియ నకాష్ సంఘం భీంగల్ కు చెందిన 50 మంది మహిళా మణులు ప్రత్యేక పూజలతో పాటు ఒడి బియ్యాలు సమర్పించుకున్నారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో కోలాటాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ శ్రీ నింషాంబ దేవి ఆలయానికి చెందిన సేవకులైన భ్రమరోతు గంగాధర్ నర్సింగ్ రావు కమల్ వర్మ, నవనీత్, డా, పవన్ కుమార్, సత్వావే సంతోష్ కుమార్ తదితరులు భక్తులకు ఆహ్వానం పలికి అమ్మవారి తరపున పండ్లు పొలాలను అందించారు. “అలకొండ పురి రమ్య నగ్రై: నవబి రావృతా !తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతిష్ఠితా!! (తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకొండ,వల్లకొండ, ఏ బాల్కొండలో కొలువై ఉన్న శ్రీ నిమిషంబ దేవి నిత్య నైవేద్య పూజలను అందు కుంటూ ఉంది. అల్లయ్య కొండయ్య సామ్రాజ్యంలో రాజస్థాన్ రాష్ట్రం నుండి శ్రీ సోమ క్షత్రియులు అల్లాకొండ కు వచ్చేటప్పుడు శ్రీ నిమిషంబ దేవి పంచంలోహ విగ్రహాన్ని 1059 లో తీసుక వచ్చి కుల గురవైన గోవిందయ్య నేతృత్వంలో పూజలు జరిగాయని చరిత్ర ఆధారాల వల్ల తెలుస్తుంది. బాల్కొండ లో పూర్వం నుండే అనగా అక్టోబర్ 2026 నాటికీ (967) సంవత్స రాలుగా నిత్య నైవేద్య పూజలు కొనసాగడం విశేషం పైగా భారత దేశంలోనే 4 వ ఆలయంగా ప్రసిద్ధి. ఇది ఇలా ఉండగా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 16 శుక్రవారం టోకెన్ నేం (81) హైదరాబాద్ లోని సైనిక పురికి చెందిన ధనలకోట భూపతి వర్మ జ్యోతి, మనోజ్,స్వప్న, వి. వినేద్ర వర్మ,సౌమ్య వై. అరన్ కుమార్, స్రవంతి కుటుంబం వారిచే “అన్నదానం’ నిర్వ హిస్తున్నా రని ఆలయ సేవకులు బి. గంగాధర్ తెలిపారు. మహాదానం”అన్నదానం చేస్తే పుణ్యఫలం, ఆకలితో ఉన్న వారికి అన్నం దానం చేయడం వల్ల “నిత్యం అన్నపూర్ణ “ కొలిచినట్లే కాకుండా ఆ ఇంట్లో సిరి సంపాదలకు నిలయంగా మారు తుందని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావుఈ సందర్బంగా విజ్ఞప్తి చేసారు.

## ఐసీడీఎస్ అంగన్‌వాడీ ఆధ్వర్యంలో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

## ముఖ్య అతిథులుగా సర్పంచ్ లతిక, మాజీ జెడ్పీటీసీ కొమ్మిశెట్టి విజయ



**గంభీరావుపేట , అక్టోబర్ 14 జనం సాక్షి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని గోరంటాల గ్రామంలో ఐసీడీఎస్ అంగన్‌వాడీ సెక్టార్ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ కళావతి నేతృత్వంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ లతిక, మాజీ జెడ్పీటీసీ కొమ్మిశెట్టి విజయ ముఖ్య అతిథులుగా హాజరై అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజించే బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు మన సంప్రదాయాలను భావితరాలకు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అంగన్‌వాడీ సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్త ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక శిబిరాలు

## ఈ నెల 15, 16 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ఓలు అందుబాటులో



**ఇల్లంతకుంట, అక్టోబర్ 14 (జనం సాక్షి):**

ఇల్లంతకుంట మండలంలో కొత్త ఓటర్ల నమోదు కోసం ఈ నెల 15, 16 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రాచకట్ల సురేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ. సుధర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రెండు రోజులు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడానికి అర్హులైన కొత్త ఓటర్లు ఫారం-6 నింపి సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.

# బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా పంచాయతీ సిబ్బందికి నగదు పంపిణీ

**పెద్దలింగాపూర్, అక్టోబర్ 14 (జనంసాక్షి):**

బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య గ్రామ పంచాయతీ సిబ్బందికి నగదు పంపిణీ చేశారు. గ్రామపంచాయతీకి చెందిన ఏడుగురు సిబ్బందికి ఒక్కొక్కరికి రూ. 1,000 చొప్పున మొత్తం రూ. 7,000 అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. నగదు అందజేసినందుకు సిబ్బంది సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు లింగంపల్లి అనిల్ కుమార్‌తో పాటు పంచాయతీ సిబ్బంది శీలం బాబు, మాంకాలి కిరణ్, లింగంపల్లి దుర్గాప్రసాద్, పసుల కనకయ్య,



బంగారి రుక్కవ్వ, కాంపెల్లి కనకవ్వ, పసుల లత తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి ఆశీస్సుల కోసం అడిషనల్ కలెక్టర్

**మల్యాల అక్టోబర్ 14 (జనంసాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు ఆంజనేయస్వామిని బుధవారం జగిత్యాల అడిషనల్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించబోతున్న ప్రసూనాంభ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయ అధికారులు అర్చకులు అడిషనల్ కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు.అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.కార్యక్రమంలో మల్యాల ఎమ్మార్వో శ్రీనివాస్,కొడిమ్యాల ఎమ్మార్వో నరేశ్,ఆర్ఐ తిరుపతి,ఆలయ ఏఈఓ హరిహరనాథ్,ప్రధాన అర్చకుడు మారుతి ప్రసాద్,స్థానాచార్యులు కపీందర్,ఆలయ పరిశీలకులు అశోక్,ఆలయ అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ చైర్మన్ కు నివాళులు అర్పించిన తిరుపతి యాదవ్



**రామగిరి, అక్టోబర్ 14, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిళ్ల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ చైర్మన్ కీర్తిశేషులు కొరకొప్పుల సత్యనారాయణ గౌడ్ దశ దిన కర్మ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పేరాల మహేశ్వరరావు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం,మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్,నాగేపల్లి మాజీ సర్పంచ్లు తీగల సమ్మయ్య,ఎరుకల ఓదెలు,మాజీ ఎంపీటీసీ శ్రీమతి హేమలత బుచ్చిబాబు,సుందిళ్ల గ్రామ శాఖ అధ్యక్షులు గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్,మాజీ సర్పంచ్ మార్క స్వామి గౌడ్,ఉపసర్పంచ్ జనగామ సదానందం, మాజీ ఉపసర్పంచ్ తాటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోఆప్షన్ సభ్యుల ఎన్నిక



**చొప్పదండి, అక్టోబర్ 14 (జనంసాక్షి ):**
చొప్పదండి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికను బుధవారం నిర్వ హించారు. కో-ఆప్షన్ ఎన్నిక నిమిత్తం అనుభవజ్ఞులైన వారి కేటగిరిలో (04) మైనారిటీ వర్గమునకు సంబంధించి (09) మంది దరఖాస్తులు సమర్పించినారు. ఇట్టి దరఖాస్తు సమర్పించిన వారి నుండి చేతులు ఎత్తే పద్ధతి ద్వారా ఎన్నిక నిర్వహించగా అనుభవజ్ఞులైన కేటగిరి నుండి మహేశుని సంధ్య , దూస అనసూర్యలు మైనారిటీ వర్గమునకు సంబంధం చిన వారిలో నుండి నస్రీన్ సుల్తానా, సమీనా సుల్తానా లు ఏకగ్రీవముగా కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నిక కాబడినారు. వీరికి ఇట్టి ప్రత్యేక సమావేశములో పాల్గొన్న చొప్పదండి శాసనసభ్యులు, ఎక్స్-ఆఫీషియో సభ్యులైన మేడిపల్లి సత్యం , మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి వడ్లూరి సరిత , వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస , కమిషనర్ కీర్తి నాగరాజులు ఏకగ్రీవముగా ఎన్నుకోబడిన కో-ఆప్షన్ సభ్యులకు ఎన్నిక ధృవీకరణ పత్రములను అందజేశారు. అనంతరం కమిషనర్ నాగరాజు ప్రతిజ్ఞ చేయించినారు. కోఆప్షన్ ఎన్నికలో కౌన్సిలర్లు కొట్టె సునిత, చిల్ల అర్చన, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష, ఒలుగుత్తుల సురేష్, కొత్త సుమలత, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్రెడ్డి, గుర్రం సుజిత్, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి, జిట్ట మంగ హాజరయ్యారు.

## 18న సద్దుల బతుకమ్మ & ఫ్యామిలీ డే వేడుకలు

**రామగిరి జనం సాక్షి అక్టోబర్ 14:**



రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో 18-10-2026 (ఆదివారం) సాయంత్రం 06:00 గంటల నుండి రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు "సద్దుల బతుకమ్మ , ఫ్యామిలీ డే వేడుకలు" నిర్వహించబడునని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా అధికార ప్రతినిధి బి. సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ వేడుకల్లో భాగంగా బతుకమ్మ ఆట- పాటలు నిర్వహించడం కోసం తగిన ఏర్పాట్లు చేయడమే కాకుండా ఉత్తమంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 10 ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేయబడునని అన్నారు. ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలతో విచ్చేసి ఈ వేడుకలను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## దేవస్థానాల అభివృద్ధికి నూతన పాలకవర్గాలు కృషి చేయాలి

**పలు దేవాలయాల చైర్మన్లు, డైరెక్టర్లకు ఘన సత్కారం**

**సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని, అక్టోబర్ 14, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని పలు దేవస్థానాలకు నూతనంగా చైర్మన్లుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వారిని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌతమేశ్వర దేవస్థానం చైర్మన్ గుండా రాజు, మహాలక్ష్మి ఆలయ చైర్మన్ కనుకుంట్ల బాపు, రేణుక ఎల్లమ్మ దేవాలయ చైర్మన్ తాటి బాలయ్య, శ్రీ లక్ష్మీనారాయణ టెంపుల్ చైర్మన్ వంగల తిరుమలేష్ ల ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే ఆయా దేవస్థానాల నూతన పాలకవర్గ సభ్యులు, డైరెక్టర్లను కూడా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ల సహకారంతో దేవస్థానాల అభివృద్ధికి నూతన పాలకవర్గాలు సమష్టిగా కృషి చేయాలని అన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పాలకవర్గాలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దేవస్థానాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని కొత్త శ్రీనివాస్ తెలిపారు.

## మంథని లోని పలు దేవాలయ చైర్మన్ల ప్రమాణ స్వీకారోత్సవాలు



మంథని, అక్టోబర్ 14, (జనంసాక్షి) :
రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని పట్టణంలో శ్రీ మహాలక్ష్మి ఆలయ చైర్మన్ గా కనుకుంట్ల బాపు, గౌతమేశ్వర ఆలయ చైర్మన్ గా గుండా రాజు, రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ గా తాటి బాలయ్య,శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ చైర్మన్ గా వంగల తిరుమలేష్, దేవాలయాల డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ వోడ్నల శ్రీనివాస్, రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిటీ మెంబర్ శశిభూషణ్ కాచే, చైర్మన్లు గుండా రాజు, కనుకుట్ల బాపు,వంగల తిరుమలేశ్ మాట్లాడుతూ.. ప్రమాణ స్వీకారం చేసినటువంటి దేవాలయ కమిటీల చైర్మన్లు అందరికీ ముందుగా నాయకులు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరినీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. మంత్రి శ్రీధర్ బాబు మన ప్రాంతం మంత్రపురి అని వేదాలకు నిలయంగా పేరు ఉంది అని మన ప్రాంతంలో అనేక దేవాలయాలు పుణ్యక్షేత్రలకు నిలయం అని నాయకులు అన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి లక్షలాది మంది భక్తులు తరలివస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయాల్లో అన్ని వస్తువులను కల్పించాలని పాలకవర్గ సభ్యులందరూ సమన్వాయంతో పనిచేసుకుంటూ ముందుకెళ్లాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రాంత అభివృద్ధికి వారు ఎంతో కృషి చేస్తున్నారని గోదావరి వద్ద పుష్కర ఘాట్ల పనులు శరవేగంగా సాగుతున్నాయని అతిపెద్ద ఘాటును నిర్మిస్తున్నారు, స్థానాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకుంటూ వారు ఈ మంథని పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారు చేస్తున్నటువంటి పనులలో ప్రతి ఒక్కరు బాగాస్వాములు ఈ మంథని పట్టణ అభివృద్ధికి, దేవాలయలకు సహకరించాలని దేవాలయాల్లో ప్లాస్టిక్ నిషేధం చేయాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో రాజ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మార్కెట్ చైర్మన్ బాపురెడ్డి

**కథలాపూర్ అక్టోబర్ 14 (జనం సాక్షి)**
కథలాపూర్ మండల ఇప్ప పల్లి, సిరికొండ గ్రామంల్లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని దుర్గాదేవి మండపంలో దుర్గ దేవి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి
ఈ కార్యక్రమం లో వారి వెంట ఇప్ప పెల్లి గ్రామ సర్పంచ్ సాంబా నవీన్,ఉప సర్పంచ్ రంజిత్, భూషణ్ రావుపేట సర్పంచ్ బద్దం మహేందర్,కథలా పూర్ మండల మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి లింబాద్రి,గడ్డం శేఖర్, పురుకుటపు గంగారెడ్డి, పురుకుటపు సంతోష్, బోడ మాధవ రెడ్డి, ప్రమోద్ తదితరులు ఉన్నారు.

## ఎస్.జీ.ఎఫ్ క్రికెట్ లో ప్రతిభ కనబర్చిన సాక్షిత్



**రామగిరి జనం సాక్షి అక్టోబర్ 14:**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన పల్లె సాక్షిత్ రావు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ పోటీలలో ప్రతిభ కనబరిచారు. పెద్దపల్లి జిల్లా ఎస్.టీ.పీ.సీ లో ఎస్.జీ.ఎఫ్ క్రికెట్ పోటీలు జరిగాయి. పెద్దపల్లి జిల్లా అండర్-17 కెప్టెన్ గా వ్యవహరిస్తున్న సాక్షిత్ రావు, కమాన్ పూర్ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కరీంనగర్ జట్టు పై 2 ఓవర్ల వేసి, 3 వికెట్లు తీసి, 7 పరుగులు ఇచ్చాడు. ఒక్క రన్ అవుట్ చేశారు. సాక్షిత్ రావు ను ఎస్.జీ.ఎఫ్ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ కనుకుంట్ల, లక్ష్మన్, మాజీ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, కోచ్ ఎం.సురేష్, సురేష్ అకాడమీ కోచ్ ఎం.సురేష్,హేమంత్, అనిల్ రెడ్డి లు అభినందించారు.

## మహాశక్తి సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు..**

**అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**

**గంభీరావుపేట, అక్టోబర్ 14 (జనం సాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మహాశక్తి సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు భక్తిపారవశ్యంతో అమ్మవారిని పూజించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి బోడి బియ్యం సమర్పించి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై దుర్గామాతను దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాలతో మండల కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



# గనుల ఆవరణలో సంబరాలు

- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు కృతజ్ఞతలు తెలిపిన కార్మిక వర్గం..

- స్వీట్లు పంపిణీ చేసి.. పటాకులు పేల్చిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ టీం..



**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క, ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ చిత్రపటాలకు సింగరేణి కార్మికులు పాలాభిషేకం చేశారు. 34% లాభాల వాట ప్రకటనతో సింగరేణి బొగ్గు గనుల్లో అంబరాన్ని అంటిన సంబరాలు.. రాష్ట్ర ప్రభుత్వనికి, రామగుండం నియోజవర్గం శాసనసభ్యులు ఎం ఎం రాజ్ ఠాకూర్ కి కృతజ్ఞతలు తెలియజేసిన కార్మిక వర్గం. ఆర్ జీ. 1 ఏరియా లో అన్ని గనుల మీద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసిన మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేషన్ అధ్యక్షులు ముస్తఫా, రాజ్ ఠాకూర్ టీం సభ్యులు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు, రామగుండము ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఇతర కోల్ బెల్ట్ ఎమ్మెల్యే ల సమక్షంలో 2025-26 సంవత్సరము గాను 1754 కోట్లు లాభాలు రాగ 34% లాభాల వాటా ను ప్రకటించడం జరిగింది.
ఈ సందర్భంగా ఆర్జీ.1 ఏరియా అన్ని గనుల బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది అనంతరం మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ సగటున ప్రతి కార్మికునికి 1,54,000 రూపాయిలు అందజేయడం జరుగుతుంది అంతే కాకుండా కాంట్రాక్టు కార్మికులకు 5500 రూపాయలు ప్రకటించడం జరిగింది.సింగరేణి కార్మికులు మెడికల్ బోర్డు కి కొత్తగూడెంకి వెళ్లకుండా ఏరియా హాస్పిటల్ లోనే మెడికల్ బోర్డు నిర్వహిస్తారు.సింగరేణి కార్మికుల దశాబ్దాల కల సొంతింటి కల సాకారంకు శ్రీకారం చుట్టడం జరిగింది.ఇన్కమ్ టాక్స్ పెర్క్స్ మీద మినహాయింపుకు చర్యలు చేపట్టడం జరిగింది. పెండింగ్ లో ఉన్న మారుపేర్ల సమస్యకు అతిత్వరలో పరిష్కారం లభిస్తుంది.డిస్మిస్ కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా రీఎంప్లాయిమెంట్ కి అవకాశం.అధికారులకు సంబంధించి పి అర్ పి చెల్లింపు,15 రోజుల్లో పెండింగ్లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల నియామక పత్రాల పంపిణీ జరుగుతుంది. అన్ని ఏరియా హాస్పిటలను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా మార్పు.శిథిలావస్థలో ఉన్న డి టైప్ క్వార్టలని అధినికరిస్తూ నెహ్రూ హౌసింగ్ బోర్డుగా మారుస్తాం అని చెప్పడం జరిగింది.సింగరేణి కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ నాయకత్వం లో సింగరేణి కార్మికులకు వారి హక్కుల కోసం ఎల్లవేళలా అండగా ఉంటాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. ముస్తఫా, రాజ్ ఠాకూర్ టీమ్ సభ్యులు జనగామ శ్రీనివాస్,అరగంటి కృష్ణ, పాకాల సాయికుమార్,గడ్డం క్రిష్ణ, ధార సుశీల,గోషికే కనకయ్య,మంద రమేష్ గౌడ్, బద్రి శంకర్, ఎల్. ఆంజనేయులు,పోతారుబోయిన సమ్మయ్య, పైడిపెల్లి అశోక్,పాల్, రమేష్ సంపత్, శ్రీనివాస్ జగన్ నాయకులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



## గన్నేరువరంలో ఘనంగా దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు

**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మార్వో ఇప్ప నరేందర్ - ఘనంగా అన్నదాన కార్యక్రమం**

**గన్నేరువరం, అక్టోబర్ 14 (జనంసాక్షి):**
గన్నేరువరం మండల కేంద్రంలో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం ఈ ఉత్సవాల్లో భాగంగా గన్నేరువరం తహసీల్దార్ ఇప్ప నరేందర్, గన్నేరువరం కార్యదర్శి వెంకటరెడ్డి, యువజన సంఘాల రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు బుర్ర రాజ్ కోటి గౌడ్,బిఎల్ఓ తిరుపతి గౌడ్, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు ముఖ్య అతిథులకు అమ్మవారి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

**అన్నదాన కార్యక్రమం:**
అదేవిధంగా దేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 1 గంటకు వివేకానంద విగ్రహం వద్ద యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నిర్వాహకులకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా లంబాడి తండాలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

8వకాలనీ (జనంసాక్షి), అక్టోబర్ 14: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా 8వ కాలనీ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో లంబాడి తండాలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాపాలనను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛ భారత్ లక్ష్య సాధనకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 8వ కాలనీ బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల కుమార్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకుడు లింగం నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షుడు



అనిల్ కుమార్‌తో పాటు నాయకులు భూక్య సమ్మయ్య నాయక్, ఇస్లావత్ సతీష్, నగావత్ రాజ్ కుమార్, శ్రీనివాస్ నాయక్, సాయి కుమార్, మునావత్ అరుణ్ నాయక్, మాలోత్ కుమార్ నాయక్, నగావత్ రాకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కల్లాల వద్దే తక్కువ ధరకు కొనుగోలు

**ముస్తాబాద్ అక్టోబర్ 14( జనం సాక్షి)**
మండలంలో వరి కోతలు ప్రారంభం కావడంతో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకుంటున్నాయి. మండలంలో వరి కోతలు ప్రారంభం కావడంతో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకుంటున్నాయి. సన్న బియ్యం ధర క్వింటాలుకు రూ. 8 వేల వరకు చేరడంతో సన్న రకాల వడ్లకు డిమాండ్ పెరిగింది.దీంతో కొందరు వ్యాపారులు పచ్చి ధాన్యాన్ని సైతం క్వింటాలుకు రూ. 3,400 నుంచి రూ. 3,500 వరకు కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దొడ్డు రకం వడ్లు క్వింటాల్ కు పంట పొలాల వద్ద 2400 రూపాయలు చెల్లించి దళారులు వడ్లను కొనుగోలు చేస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న కొందరు ట్రేడ్ లైసెన్సులు లేని దళారులు గ్రామాల్లోకి ప్రవేశించి రైతుల నుంచి తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.
కల్లాల వద్దే తక్కువ ధరకు కొనుగోళ్లు.వరి కోతలు పూర్తయిన వెంటనే ధాన్యాన్ని విక్రయించాలనే తొందరలో ఉన్న రైతుల పరిస్థితిని కొందరు వ్యాపారులు, మధ్యవర్తులు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు కల్లాల వద్దే క్వింటాలుకు రూ. 3,100 చొప్పున ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు ఆర్థిక నష్టం కలిగిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యాన్ని కోసిన తర్వాత ఆరబెట్టడం, తేమశాతం నిర్దేశిత స్థాయికి వచ్చే వరకు వేచి చూడటం రైతులకు భారంగా మారుతుంది. కూలీల ఖర్చులు, వాతావరణ పరిస్థితులు, ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన సదుపాయాల కొరత వంటి సమస్యలతో కొందరు దళారులు రైతులను ఆసరా చేసుకుని అందినంత దండుకుంటున్నారు. మరోపక్క రైస్ మిల్ నిర్వాకులు ప్రతి ట్రాక్టర్ లోడు వెనుక 50 కిలోల వడ్లు అదనంగా రైతుల వద్ద కోత కోస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు ప్రభుత్వ యంత్రాంగం మాత్రం ఏమాత్రం పట్టించుకోవడంలేదని అనుమానాలు వ్యకమవుతున్నాయి.

# నాపై కావాలనే తప్పుడు ప్రచారం

◆ దురుద్దేశంతోనే బురదజల్లుతున్నారు.. ◆ కాంగ్రెస్ సీనియర్ నేత పత్తి కృష్ణారెడ్డి ఘాటు వ్యాఖ్యలు

**హుజురాబాద్, అక్టోబర్ 14 (జనం సాక్షి ) :**
రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగానే కొందరు పనిగట్టుకుని తన వ్యక్తిత్వాన్ని హననం చేసేందుకు తప్పుడు ఆరోపణలు, అసత్య ప్రచారాలకు తెగబడుతున్నారని వెంకట్రావుపల్లి సర్పంచ్ అనిత భర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆధారాలు లేని ఆరోపణలతో తన ప్రతిష్టను దిగజార్చాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని, న్యాయస్థానాల ద్వారా చట్టపరమైన గుణపాఠం చెబుతానని హెచ్చరించారు. బుధవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని కుమార్ యాదవ్ తనపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆ ఆరోపణల్లో రవ్వంతైనా నిజం లేదని, పూర్తిగా కల్పిత కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.

**అంతా చట్టబద్ధమే.. ఏ తప్పూ చేయలేదు...**
వివాదంగా చిత్రీకరిస్తున్న భూ వ్యవహారంపై ఆయన స్పష్టతనిస్తూ పూర్తి వివరాలు వెల్లడించారు. 2019లోనే తన సొంత సోదరుడు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి నుంచి అన్ని ప్రభుత్వ నిబంధనలకు లోబడి, చట్టబద్ధంగా ఎకరం నాలుగు గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు పత్రాలతో సహా స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అక్రమాలకు తావులేదని, అంతా పారదర్శకంగా జరిగిందని తేల్చిచెప్పారు.




**భూమిని కాజేయాలనే కుట్ర?**
ఈ వ్యవహారంలో ఆరోపణలు చేస్తున్న మృతి చెందిన ఓదెలు తో గాని ఆయన కుమారునితో గాని తనకు ఎలాంటి ప్రత్యక్ష ఆర్థిక సంబంధాలు గానీ, లావాదేవీలు గానీ లేవని కృష్ణారెడ్డి కుండబద్దలు కొట్టారు. తన సోదరుడు విష్ణువర్ధన్ రెడ్డికి సంబంధించిన బకాయిల అంశం వచ్చినప్పుడు కూడా, కుటుంబ బాధ్యతగా ఆ బాకీ మొత్తాన్ని చెల్లించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నానని తెలిపారు. గతంలోనే బాకీ కింద రూ. 2.70 లక్షల చెక్కును ఇచ్చేందుకు ముందుకు వచ్చినా, కావాలనే వారు తిరస్కరించారని గుర్తుచేశారు. బాకీ సొమ్ము తీసుకోవడం వారి ఉద్దేశం కాదని, ఎలాగైనా ఆ విలువైన భూమినే లాక్కోవాలనే దురాశతోనే కొందరి అండదండలతో ఈ రకమైన బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

**హద్దు మీరితే న్యాయపోరాటమే...**
వాస్తవాలు ఇలా ఉంటే, రాజకీయ లబ్ధి కోసమే తనపై అసత్యాలు ప్రచారం చేస్తూ సమాజంలో తన పరువు తీయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా తప్పుడు ప్రచారాలు, దుష్ప్రచారాలను తక్షణమే మానుకోవాలని, లేనిపక్షంలో పరువు నష్టం దావాతో పాటు క్రిమినల్ చర్యలకు వెనుకాడబోనని ఆయన హెచ్చరించారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ పోస్టుల ప్రొవిజనల్ జాబితా విడుదల

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర**

**- అభ్యంతరాల స్వీకరణకు అక్టోబర్ 15, 16 తేదీల్లో అవకాశం**

**- జిల్లా వెబ్‌సైట్‌లో, డీఎంహెచ్ఓ కార్యాలయంలో అందుబాటులో జాబితా**

పెద్దపల్లి,అక్టోబర్ 14(జనంసాక్షి) :



పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కార్యక్రమం కింద వైద్య ఆరోగ్యశాఖలో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ జాబితాను విడుదల చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం కింద ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు 08, స్టాఫ్ నర్స్ పోస్టులు 15, ఎంఎల్‌హెచ్‌పీ పోస్టులు 08, ఎస్‌టీఎల్ఎస్ పోస్టులు 02, ఏఎన్‌ఎం పోస్టులు 03, ఫార్మసిస్ట్ పోస్టు 01, పాథాలజిస్ట్ పోస్టు 01, ఓబీజీ స్పెషలిస్ట్ పోస్టులు 02 భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ జాబితాను విడుదల చేసినట్లు తెలిపారు. సదరు ప్రొవిజనల్ జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ. పెద్దపల్లి తెలంగాణ గౌ ఇన్ లో, అలాగే జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రొవిజనల్ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు అక్టోబర్ 15, 2026 నుంచి అక్టోబర్ 16, 2026 వరకు రెండు రోజులలో తమ అభ్యంతరాలను సంబంధిత కార్యాలయంలో సమర్పించాలని డాక్టర్ వై. పవిత్ర ఆ ప్రకటనలో సూచించారు.

## భారీ గజమాలతో కేటీఆర్‌కు ఘన స్వాగతం

**దాసరి ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణుల సందడి**

**జై తెలంగాణ.. జై కేటీఆర్ నినాదాలతో హోరెత్తిన రహదారులు**

**పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు**

**కేటీఆర్‌కు అభివాదం పలికిన అభిమానులు**



పెద్దపల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి):
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించిన సింగరేణి గర్జన బహిరంగ సభకు హాజరయ్యేందుకు వెళ్తుండగా పెద్దపల్లి వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాసరి ప్రశాంత్‌రెడ్డి నేతృత్వాన బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివచ్చి కేటీఆర్‌కు భారీ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేటీఆర్ రహదారి పొడవునా అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు 'జై తెలంగాణ.. జై కేటీఆర్' అంటూ నినాదాలు చేయడంతో పరిసరాలు మార్మోగాయి. అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో రహదారిపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

## టాస్ ఎస్ ఎస్ సి ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతం

**- జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద**

పెద్దపల్లి,అక్టోబర్ 14(జనంసాక్షి) :



జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, సెకండ్ స్కూల్ సర్టిఫికెట్, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 02 కేంద్రాలలో టాస్ ఎస్ ఎస్ సి ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పరీక్షలలో ఉదయం 10వ తరగతి పరీక్షలకు గాను 73మంది అభ్యర్థులకు 58 మంది అభ్యర్థులు (79%) హాజరయ్యారని, ఇంటర్మీడియట్ పరీక్షలకు 120 మంది అభ్యర్థులకు గాను 102 మంది (85%) హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం జరిగిన ఇంటర్ పరీక్షలకు 16 మంది అభ్యర్థులకు గాను(10) మంది అభ్యర్థులు (63%) హాజరయ్యారు. ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### ప్రభుత్వ కార్యాలయాల్లో క్రమశిక్షణతో

# కూడిన పరిపాలన అందించాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- ఉద్యోగుల హాజరును 'మీ ప్రమాణం' యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలి**

**- పెండింగ్ కోర్టు కేసులు, ఆర్టీఐ దరఖాస్తులు, ప్రజావాణి ఫిర్యాదులు, ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలి**

**- జిల్లా అధికారుల టూర్ డైరీలను ప్రతి నెలా సమర్పించాలి**



పెద్దపల్లి,అక్టోబర్ 14(జనంసాక్షి) : జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో క్రమశిక్షణతో కూడిన పరిపాలన అందించాలని, ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు జే. అరుణశ్రీ, బి. శ్రీరాములుతో కలిసి వివిధ పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ప్రతి ఉద్యోగి సమయానికి విధులకు హాజరుకావాలని, ఉద్యోగుల హాజరును అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి 'మీ ప్రమాణం' యాప్‌లో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ఉద్యోగుల హాజరును ఈ యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు తమ పర్యటనలకు సంబంధించిన టూర్ డైరీలను ప్రతి నెలా తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. విధుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు, సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) దరఖాస్తులు, ప్రజావాణి ఫిర్యాదులు, ఇతర పెండింగ్ ఫైళ్లను నిరంతరం సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ అంశాల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యాలయ భవనాలు, పరిసరాల పరిశుభ్రతను కాపాడటం సంబంధిత అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. కార్యాలయాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా నిరంతరం చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పరిపాలనాపరమైన అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అందరూ జిల్లా అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా మెరుగుపరచాలి

### సిఎండిని కోరిన శశిభూషణ్ కాచే

**మంథని, అక్టోబర్ 14, (జనంసాక్షి) :**
మంథని నియోజకవర్గంలో విద్యుత్తు సరఫరా మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం టిపిసిసి ఈసీసీ సభ్యులు శశిభూషణ్ కాచే వినతిపత్రం అందజేశారు. ఈ విషయంలో సి అండ్ ఎండి వరుణ్ రెడ్డి స్పందించినట్లు శశిభూషణ్ తెలిపారు. మంథని నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా మెరుగుపరిచేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. రైతులకు అదనంగా విద్యుత్ సరఫరా చేసి పంట పొలాలను కాపాడుతామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. శశిభూషణ్ వెంట మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కొడుదుల వెంకన్న ఉన్నారు.



## తాసిల్దార్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

రుద్రంగి అక్టోబర్ 14 (జనం సాక్షి)
రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం స్థానిక తహసీల్దార్ పుష్పలత ఆధ్వర్యంలో బతుకమ్మ ముందస్తు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నటరాజ్, స్థానిక సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసీ చైర్మన్ చేల్కల తిరుపతి, మండల అధ్యక్షుడు ఎర్రం గంగా నరసయ్య గ్రామ కార్యదర్శి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడిపాడారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని, ఆడపడుచులు సంతోషంగా జరుపుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉషోదయ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**బోధన్, అక్టోబర్ 14 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాలశ్రీనీ బుధవారం విద్యార్థులు బతుకమ్మ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య అంగరంగ వైభవంగా, సాంప్రదాయ బద్ధంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల డైరక్టర్ వెంకట రమణి, కళాశాల చైర్మన్ సూర్య ప్రకాష్ లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పెద్ద పండుగ అని ప్రజలందరూ ఐకమత్యంతో జరుపుకునే పండుగ అని, ఇది సంస్కృతిలో ఒక భాగమని తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తుందన్నారు. విద్యారులు చదువుతో పాటు ఆటపాటలు నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక భావంలో ఆనందంగా జరుపుకోరాలని. ప్రతి పల్లె, పట్టణం బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉషోదయ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా భవానీ దేవి ఆలయానికి పోటెత్తిన భక్తజనం

## వైష్ణవీ రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

కరీంనగర్ బ్యూరో అక్టోబర్ 14



**( జనం సాక్షి) :** కరీంనగర్ నగునూర్ గ్రామంలో వెలసిన శ్రీ దుర్గా భవానీ దేవి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గ భవానీ దేవి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. ఆలయ ప్రాంగణమంతా "జై భవానీ.. జై జై భవానీ" నామస్మరణతో మారుమోగింది. గరుడ వాహనంపై ' అమ్మవారు పసుపు రంగు పట్టు చీరను ధరించి, విశేషం గా వైష్ణవీ దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దివ్య దర్శనమిచ్చారు. గరుడ వాహనంపై శోభాయమానంగా కొలువుదీరిన జగన్మాతను దర్శించుకుని భక్తులు పులకించిపోయారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కరీంనగర్ జిల్లా న్యాయమూర్తి (డిస్ట్రిక్ట్ జడ్జి) శ్రీ దుర్గా భవానీ దేవిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో వారికి ఘనస్వాగతం పలికిన నిర్వాహకులు, ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించారు. పూజల అనంతరం వేదపండితులు న్యాయ మూర్తికి వేదాశీర్వచనం తో పాటు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

**బండారుపల్లి గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

బోధన్, అక్టోబర్ 14 ( జనంసాక్షి ) : బోధన్ మండలం బండారుపల్లి గ్రామంలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం దుర్గామాత ప్రతిష్టాపన నాలుగో రోజున బతుకమ్మ సంబరాలను నిర్వహించుకోవడం మానవాతిగా వస్తుంది. ఈ మేరకు గ్రామంలోని మహిళలు ఆడపడుచులు బతుకమ్మలను ఎంతో అందంగా వివిధ రకాల పూలతో పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆటపాటలతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పండగ ఐక్యతను చాటారు. బతుకమ్మ గ్రామంలోని అందరిని చల్లగా చూడాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని వేడుకోవడం జరిగిందని గ్రామ సర్పంచ్ కాడి సాయిలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గణేష్ పటేల్, మారుతి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కూష్మాండ అవతారంలో దర్శనమిచ్చిన కనక దుర్గ అమ్మవారు.

జగిత్యాల బ్యూరో అక్టోబర్ 14(జనం సాక్షి)
కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దుర్గ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు బుధవారం అమ్మవారు కూష్మాండ అవతార శాకాంబరీ అలంకారణలో దర్శనం ఇచ్చారు.. సప్త హారతులతో విశేష కనక దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నిత్య పూజ, నక్షత్ర హారతి అనంతరం అభిషేకం భవానీ మాతలు, దీక్ష పరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు, అనంతరం సప్త హారతులతో కనక దుర్గా అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం అమ్మవారి మండపానికి చేరుకున్న భక్తులు బిక్షగా అన్నప్రసాదం స్వీకరించినట్లు కనక దుర్గ సేవ సమితి సభ్యులు తెలిపారు.

# అటవీ సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

○అటవీ భూముల ఆక్రమణలు, వన్యప్రాణుల వేటకు పాల్పడితే చర్యలు

○విద్యుత్ ఉచ్చులతో వన్యప్రాణులకు ప్రమాదం ○ గ్రామస్తులకు అధికారుల సూచనలు







**ఇందల్వాయి, అక్టోబర్ 14 (జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం జీకే తండా గ్రామంలో అటవీ సంరక్షణపై అటవీ శాఖతో పాటు వివిధ లైన్ డిపార్ట్‌మెంట్ల ఆధ్వర్యంలో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ సంపద, వన్యప్రాణులు, అటవీ భూముల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామస్తులకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) రవి మోహన్ బట్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో చెట్లను అక్రమంగా నరకడం, అటవీ భూములను ఆక్రమించడం, వన్యప్రాణులను వేటాడటం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. అటవీ చట్టాలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడటంలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అటవీ భూములను ఆక్రమించరాదని, వాటి పరిరక్షణకు అటవీ, రెవెన్యూ శాఖలకు సహకరించాలని కోరారు. పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం, వన్యప్రాణులను పట్టుకునేందుకు విద్యుత్ ఉచ్చులు అమర్చడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఇలాంటి చర్యల వల్ల వన్యప్రాణులతో పాటు ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్, మండల వ్యవసాయ అధికారి, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. అటవీ సంరక్షణ, వన్యప్రాణుల రక్షణ, అటవీ భూముల పరిరక్షణ కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## భూముల రీసర్వేకు సహకరించాలి

**సిరికొండ 14 అక్టోబర్ జనంసాక్షి**

సిరికొండ మండలంలోని పెద్ద వాల్గోట్ గ్రామాన్ని సిరికొండ మండలంలో పైలట్ గ్రామంగా ఎంపిక చేసి భూముల రీ సర్వే చేస్తున్నట్లు జీట శ్రీనివాస్ అన్నారు. గ్రామాల్లోని రైతులు ప్రజలు సర్వేకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో నెలకొన్న ఏళ్ల సమస్య తీర్చడానికి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివాదం లేకుండా గ్రామీణ ప్రజలు సహకరించుకుంటే సమస్య పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ప్రభుత్వం సర్వే చేసి నిర్దిష్ట హద్దులు గుర్తించి భూ దార్ కార్డులు ఇస్తుందని అన్నారు. అధికారులు ఎలాంటి తప్పులు దొర్లకుండా సర్వే పారదర్శకంగా చేయాలనీ ఆదేశించారు. స్థానిక సర్పంచ్ వనిత నర్సింగ్. తాసిల్దార్ రవీందర్ రావు. ఎంపీడీవో ఆరిఫ్ అహ్మద్. వి డి సి చైర్మన్ చిన్న గంగారెడ్డి. నర్సారెడ్డి. రాములు. గ్రామస్తులు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు ఇబ్బందులు లేకుండా భూ రీసర్వే చేపట్టాలి

**గ్రామసభలో అధికారులకు ఏడీ శ్రీనివాస్ ఆదేశాలు**



**సిరికొండ, అక్టోబర్ 14 జనంసాక్షి:** భూముల రీసర్వే ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఏడీ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం సిరికొండ మండలంలోని పెద్దవాల్గొట్ గ్రామంలో రీసర్వే ప్రక్రియపై నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూముల సరిహద్దు సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రీసర్వే చేపడుతోందని తెలిపారు. రీసర్వే ద్వారా భూముల హద్దులకు సంబంధించిన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. సర్వే నిర్వహించే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా సమాచారం అందించాలని, వారి సమక్షంలోనే సర్వే చేపట్టాలని అధికారులకు సూచించారు. సాంకేతిక పరికరాలతో సర్వే నిర్వహిస్తున్నందున భూముల హద్దులు, ఇతర వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు తమ భూములకు సంబంధించిన వివరాలపై స్పష్టత కల్పిస్తూ, రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన 399 సర్వే నంబర్‌కు సంబంధించిన అంశాన్ని నర్సింగ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ గ్రామసభలో ఏడీ శ్రీనివాస్, డీఐ శివకుమార్, స్థానిక సర్పంచ్ పిట్ల వనిత నర్సింగారావు, ఉపసర్పంచ్ రాములు, గ్రామ కార్యదర్శి, జీపీఓలు, సర్వేయర్లు, వీడీసీ చైర్మన్ గంగారెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ రఫీ అహ్మద్, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, సంబంధిత అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 73వ సీనియర్ బాలుర కబడ్డీ జట్టు ఎంపికలు

**పిట్లంలో అక్టోబర్ 17న సీనియర్ బాలుర కబడ్డీ జట్టు ఎంపికలు**

**85 కిలోల లోపు బరువు ఉన్న క్రీడాకారులు అర్హులు**

**కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ రాజన్న**



**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (జనం సాక్షి)**

కామారెడ్డి జిల్లా 73వ సీనియర్ బాలుర కబడ్డీ జట్టు ఎంపికలను ఈ నెల 17వ తేదీన పిట్లం మండలంలో నిర్వహించనున్నట్లు కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ రాజన్న తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు ఎంపికలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ ఎంపికల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు 85 కిలోల లోపు బరువు కలిగి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎంపికలకు హాజరయ్యే ప్రతి క్రీడాకారుడు పదో తరగతి మెమో, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా వెంట తీసుకు రావాలని సూచించారు. జిల్లాలోని అర్హత కలిగిన సీనియర్ బాలుర కబడ్డీ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎంపికల్లో పాల్గొనాలని సీహెచ్ రాజన్న ఒక ప్రకటనలో కోరారు.

## ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలి

**ఉపాధి హామీ పనుల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి**

**అధికారుల పనితీరుపై ప్రతిరోజూ పర్యవేక్షణ చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాలు**

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (జనం సాక్షి)**

జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలును మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు సగటున 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఉపాధి పనుల నిర్వహణలో నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని, కూలీల హాజరు, పనుల పురోగతిపై అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు, కూలీలకు ఉపాధి కల్పన, మేటీల నియామకం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 90 రోజుల వేతన ఉపాధి కల్పన, రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కొత్త అంచనాల తయారీ తదితర అంశాలపై బుధవారం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమయపాలనతో విధులు నిర్వహించాలి

ఉపాధి పనుల అమలులో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అదనపు కార్యక్రమ అధికారులు, ఇంజనీరింగ్ సలహాదారులు, సాంకేతిక సహాయకులు ప్రతిరోజూ ఉదయం 8 గంటలకల్లా విధులకు హాజరై గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించి పర్యవేక్షించాలన్నారు. క్షేత్ర సహాయకులు, మేటీలు ఉదయం 7 గంటలకల్లా విధుల్లో చేరి కూలీలను సమీకరించి పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**వెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టి**

ఉపాధి పనులకు కూలీల హాజరు తక్కువగా నమోదవుతున్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో వెనుకబడిన మండలాల పనితీరును సమీక్షించి, అవసరమైన చోట సంబంధిత అధికారులను వివరణ కోరాలని సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, అదనపు కార్యక్రమ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కూలీల సమీకరణను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతిరోజూ కూలీల హాజరును సమీక్షిస్తూ ఉపాధి కల్పన లక్ష్యాలను చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**మేటీల పనితీరును పర్యవేక్షించాలి**

అన్ని గ్రామ పంచాయతీల్లో సమర్థవంతంగా పనిచేసే మేటీలను గుర్తించి నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. మేటీలు ప్రతిరోజూ కూలీలను సమీకరించడంతో పాటు ఉపాధి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని తెలిపారు. వారి పనితీరును సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 90 రోజుల ఉపాధి

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజుల వేతన ఉపాధి కల్పించే అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. గృహ నిర్మాణ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు కొత్త అంచనాలు**



రెండో విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉపాధి పనులు కల్పించేందుకు అవసరమైన కొత్త అంచనాలను త్వరితగతిన రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల గుర్తింపు, అంచనాల తయారీ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధి కల్పించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

జిల్లాలో ఉపాధి హామీ పనుల అమలును మెరుగుపరచడంతో పాటు ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు సగటున 60 మంది కూలీలకు ఉపాధి కల్పించే లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పునరుద్ఘాటించారు. కూలీలకు నిరంతర ఉపాధి అవకాశాలు కల్పిస్తూ గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారి విజయ్ పాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, సీఈఓ చందర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్థల వివాదం.. సామాజిక బహిష్కరణ!

**కుల పెద్దల తీర్పుతో తమ కుటుంబానికి అన్యాయం జరిగిందంటూ బాధితుడి ఆవేదన అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగడం లేదని వాపోతున్న దర్నీ పోచయ్య**

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (జనం సాక్షి)**
స్థలం, దారి విషయంలో మొదలైన వివాదం చివరకు ఓ కుటుంబం సామాజిక బహిష్కరణకు గురయ్యే పరిస్థితికి దారితీసిందని బాధితుడు దర్నీ పోచయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కుల పెద్దల సమక్షంలో జరిగిన చర్చల్లో తమకు అన్యాయం జరిగిందని, అప్పటి నుంచి కులంలో జరిగే పండుగలు, శుభకార్యాలు, అశుభకార్యాలకు తమ కుటుంబాన్ని ఆహ్వానించడం లేదని వాపోతున్నాడు. తమ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నాడు.



**స్థలం, దారి విషయంలో వివాదం**
కామారెడ్డి జిల్లా రామారెడ్డి గ్రామానికి చెందిన దర్నీ పోచయ్య తనకు కేటాయించిన ఇంట్లో నివాసం ఉంటున్నాడు. తన ఇంటి పక్కనే నివసించే మరో రెండు కుటుంబాలతో స్థలం, రాకపోకల దారి విషయంలో గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోందని బాధితుడు తెలిపాడు. మూడు కుటుంబాలకు ఒకే దారి ఉండగా, తన రాకపోకలకు ఇబ్బంది కలిగేలా గోడ నిర్మించారని ఆరోపించాడు. ఇంటి వద్ద బాత్‌రూమ్ నిర్మించుకోవడానికి సైతం అడ్డంకులు సృష్టించారని పేర్కొన్నాడు.

**కుల పెద్దల తీర్పుపై బాధితుడి ఆరోపణలు**
ఈ వివాదంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కుల పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించినట్లు పోచయ్య తెలిపాడు. దీంతో కుల పెద్దల సమక్షంలో చర్చలు జరగ్గా, తన వాదనను పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించి తనకు రూ.20 వేల జరిమానా విధించారని ఆరోపించాడు. అప్పటి నుంచి తమ కుటుంబాన్ని కులంలో జరిగే పండుగలు, శుభ, అశుభ కార్యక్రమాలకు పిలవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

**ఫిర్యాదు చేసినా స్పందన లేదంటూ ఆవేదన**
తమ కుటుంబానికి జరుగుతున్న అన్యాయంపై కుల పెద్దలకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని పోచయ్య తెలిపాడు. ఈ నెల 5వ తేదీన సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు సరైన స్పందన లభించలేదని ఆరోపించాడు. సమస్యను పరిష్కరించాల్సిన వారు పట్టించుకోకపోవడంతో తమ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నాడు.

**విచారణ జరిపి న్యాయం చేయాలి**
స్థలం, దారి వివాదాన్ని సాకుగా చేసుకుని తమ కుటుంబాన్ని సామాజికంగా దూరం పెట్టడం ఎంతవరకు సమంజసమని బాధితుడు ప్రశ్నిస్తున్నాడు. ఈ వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, తమ కుటుంబాన్ని సామాజిక బహిష్కరణకు గురిచేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని దర్నీ పోచయ్య కోరుతున్నాడు. తమ కుటుంబానికి న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు.



## రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ విద్యార్థినులు

**సిరికొండ అక్టోబర్ 14(జనంసాక్షి):**
నిజామాబాద్ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11, 12 తేదీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ క్రీడా మైదానంలో నిర్వహించిన 11వ రాష్ట్ర స్థాయి మినీ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ (అండర్-13) బాలికల పోటీల్లో సత్యశోధక్ పాఠశాల విద్యార్థినులు ఏ. యుగేశ్వరి, ఎం. మేఘన అద్భుత ప్రతిభ కనబరిచారు. నిజామాబాద్ జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి బంగారు పతకాలు సాధించారు. పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఏ. యుగేశ్వరి, ఎం. మేఘనలు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటి జిల్లాకు, పాఠశాలకు ఘన కీర్తి తీసుకురావడం అభినందనీయం. ఈ సందర్భంగా బంగారు పతకాలు సాధించిన విద్యార్థినులను సాఫ్ట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి శోభన్‌బాబు, జక్రాన్‌పల్లి ఎంఈఓ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. గంగమోహన్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి గంగాధర్ తదితరులు అభినందించారు. విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించడం పట్ల సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థినులను, వారికి శిక్షణ ఇచ్చిన కోచ్‌లు అనికేత్, అనిల్‌లను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## విశాల్ షాపింగ్ మాల్ ఎదుట రోడ్డుపైనే ఆటోలు, కార్ల పార్కింగ్

**ట్రాఫిక్ ఇబ్బందులతో వాహనదారులు, ప్రజల అవస్థలు**
**పండుగ ఆఫర్లపై ఉన్న శ్రద్ధ.. పార్కింగ్ సౌకర్యాలపై ఏదీ?**

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 14 (జనంసాక్షి)**
పండుగ సీజన్ వచ్చిందంటే చాలు.. ఆకర్షణీయమైన ఆఫర్లు, రంగురంగుల పాంప్లెట్లు, భారీ ప్రకటనలు, కళ్లుచెదిరే లైటింగ్‌లతో వినియోగదారులను ఆకట్టుకునే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. అయితే కస్టమర్లను ఆకర్షించడంలో చూపుతున్న శ్రద్ధ.. వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో మాత్రం కనిపించడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కామారెడ్డిలోని విశాల్ షాపింగ్ మాల్ ఎదుట రోడ్డుపై ఆటోలు, కార్లు ఇష్టానుసారంగా నిలపడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**ఆఫర్ల హడావుడి.. రోడ్డుపై పార్కింగ్ గందరగోళం!**
పండుగ వేళ వినియోగదారులను ఆకర్షించేందుకు భారీ స్థాయిలో ప్రచారాలు, ప్రకటనలు చేస్తున్న షాపింగ్ మాల్ యాజమాన్యం పార్కింగ్ విషయంలోనూ తగిన శ్రద్ధ చూపాలని ప్రజలు కోరుతున్నారు. మాల్‌కు వచ్చే వాహనాలను రోడ్డుపై నిలపడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోందని, ముఖ్యంగా రద్దీ సమయాల్లో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.

**ప్రచారానికి పెట్టే ఖర్చులో కొంతైనా సౌకర్యాలపై పెట్టరా?**
కస్టమర్లను ఆకర్షించేందుకు రంగురంగుల పాంప్లెట్లు, భారీ ప్రకటనలు, ఆకర్షణీయమైన లైటింగ్‌లకు ప్రాధాన్యమిస్తున్న వ్యాపార సంస్థలు.. వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ వంటి కనీస సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యతను కూడా గుర్తించాలని ప్రజలు సూచిస్తున్నారు. వ్యాపారాభివృద్ధి ముఖ్యమే అయినప్పటికీ, ప్రజలకు అసౌకర్యం కలిగిస్తూ వ్యాపార కార్యకలాపాలు సాగించడం సమంజసం కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**అధికారులు స్పందించేది ఎప్పుడు?**
రోడ్డుపై అస్తవ్యస్త పార్కింగ్‌తో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి పరిస్థితిని పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. వాహనాల పార్కింగ్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవడంతో పాటు, రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రశ్న ఒక్కటే.. ఆఫర్లు కస్టమర్ల కోసమేనా? లేక వ్యాపారం కోసమేనా?**
వినియోగదారులను ఆకర్షించడమే కాకుండా, వారికి సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవాన్ని కల్పించడం కూడా వ్యాపార సంస్థల బాధ్యత. ఆఫర్లతో ప్రజలను ఆహ్వానించే సంస్థలు.. వారి రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కెమికల్ డబ్బా పేలి మహిళా కార్మికురాలు మృతి

**విచారణకు ఐ ఎఫ్ టి యు డిమాండ్**
**బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలి**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 జనం సాక్షి:**
నిజామాబాద్ నగరంలోని మిర్చి కాంపౌండ్ లో చోటు చేసుకున్న విషాద ఘటనపై ఐ ఎఫ్ టి యు తీవ్రంగా స్పందించింది. చెత్త సేకరిస్తున్న మహిళా కార్మికురాలు కెమికల్ డబ్బా పేలి మృతి చెందిన ఘటనపై లోతైన విచారణ జరిపించాలని నగర కార్యదర్శి ఎం. శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కెమికల్ డబ్బా పేలడానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాలన్నారు. కాలం చెల్లిన కెమికల్ డబ్బా బహిరంగంగా జనవాసాల్లోకి ఎలా వచ్చింది? ఎవరు బయట పడేశారు? అనే అంశాలపై అధికారులు లోతుగా విచారించాలని కోరారు. బాధ్యతారహితంగా వ్యవహరించి ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లలు ఆడుకుంటూ ఇలాంటి డబ్బలు వారి చేతుల్లో పడితే పరిస్థితి ఏందని ప్రశ్నించారు. మునిసిపాలిటీ సిబ్బంది ప్రతిరోజూ చెత్త సేకరిస్తారని, ఆ సమయంలో ఇలాంటి ప్రమాదకర ఘటనలు జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ డబ్బాలు, కెమికల్ డబ్బాలు పడేయకుండా మునిసిపాలిటీ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మృతి చెందిన మహిళా కార్మికురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని, బాధిత కుటుంబానికి మున్సిపల్ కార్పొరేషన్ తరపున రూ.10 లక్షల నష్టపరిహారం అందించాలని ఐఎఫ్టియు తరపున డిమాండ్ చేశారు.



## ఇందూరు అభివృద్ధి కొరకు స్పెషల్ ఫండ్ ఇవ్వాలి

**26వ డివిజన్ లో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 జనంసాక్షి:**
నియోజకవర్గ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫండ్ ఇవ్వాలని, ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 26వ డివిజన్ లో చేపట్టే రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఏడాది కార్పొరేషన్ లో పాలక వర్గం లేకపోవడం, కౌన్సిల్ సమావేశం జరగకపోవడంతో నిధులు లేవన్నారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్ కు రూ. 20 లక్షలు కేటాయించారన్నారు. వీటితో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు అలాగే ప్రతి డివిజన్ కు కోటి రూపాయల పనులు కూడా ప్రారంభమవుతున్నాయని తెలిపారు. అర్బన్ చాలెంజ్ ఫండ్, ఖిల్లా రామాలయంలో రోప్ వే కు డీపీఆర్ కూడా సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కూరగాయల ఉమారాణి, స్థానిక కార్పొరేటర్ బంటు రాము, బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి మురళి, మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కూష్మాండ అవతారంలో భక్తులకు దర్శనం..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (జనంసాక్షి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు వైభవంలో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు అమ్మవారు కూష్మాండ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాజన్న ఆలయంలో ఉదయం ఆలయ అర్చకులు శ్రీ లక్ష్మీగణపతి స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శ్రీ సూక్తం, దుర్గాసూక్తం, లలితా సహస్రనామ చతుష్టోపచార పూజలు వేదమంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని మండపంలో అమ్మవారి ప్రత్యేక దర్శనాలు, పూజలకు ఏర్పాట్లు చేశారు. అనుబంధ ఆలయాల్లో పరివార దేవతలకు అభిషేకాలు,అర్చనలు, పారాయణాలు, జపాలు, హోమాలు నిర్వహించారు.



# కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## గౌరీమాతకు పూజలు నిర్వహించిన కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 జనంసాక్షి:**
బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో టీఎన్జీఓ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ భుజంగరావు తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. దాండియా, కోలాటాలతో బతుకమ్మ సంబురానికి వన్నె చేకూర్చారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఉత్తమ అలంకరణతో కూడిన బతుకమ్మలను ఎంపిక చేసి, బహుమతులు అందజేశారు. ఈ ఉత్సవాల్లో టీఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు రమణ్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



# దమ్మన్నపేటలో కేసీసీ రుణాల రెన్యువల్‌పై ప్రత్యేక శిబిరం

## రైతులు సకాలంలో రుణాలు రెన్యువల్ చేసుకోవాలి: ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ పరమేష్

**గంభీరావుపేట అక్టోబర్ 14 జనంసాక్షి:**
గంభీరావుపేట ఎస్‌బీఐ బ్రాంచ్ ఆధ్వర్యంలో దమ్మన్నపేటలో రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) పంట రుణాల రెన్యువల్‌పై ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ పరమేష్ మాట్లాడుతూ రైతులు తమ పంట రుణాలను గడువులోగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. సకాలంలో రుణాలను రెన్యువల్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ సబ్సిడీ ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గడువులోగా రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేయకపోతే సబ్సిడీ ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ హమీద్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ కబడ్డీ పోటీలో సత్తా చాటిన పోనుగంటి ఆద్య

**ముస్తాబాద్ అక్టోబర్ 14 (జనం సాక్షి )**



అఖిల భారత స్థాయి అండర్ 14 (నేషనల్) కబడ్డీ పోటీలో ముస్తాబాద్ మండలం పోతుగల్ కు చెందిన పొనుగంటి స్వాతి శ్రీకాంత్ దంపతుల కూతురు ఆద్య మధ్య ప్రదేశ్ లోని బెథు లో మంగళవారం జరిగిన ఫైనల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతికి ఎంపికైనట్లు కోచ్ తెలిపారు ఫైనల్స్ లో దక్షిణమధ్యక్షేత్రం శ్రీ సరస్వతీ విద్యా మందిర్హై స్కూలు కామారెడ్డిలో చదువుతున్న ఆద్య జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఆద్య టీం ప్రథమ స్థానంలో నిలిచారు పోతుగల్ కు చెందిన ఆద్య కామారెడ్డి లోని సరస్వతి విద్యా మందిర్ లో 8వ తరగతి చదువుతున్నట్లు విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు తమ కూతురు జాతీయస్థాయిలో రాణించడం ఆనందంగా ఉందని తల్లిదండ్రులు స్వాతి శ్రీకాంత్ ఆనందం వ్యక్తం చేశారు గ్రామస్తులతోపాటు మండల కబడ్డీ క్రీడాకారులతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.




# టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**ముస్తాబాద్ అక్టోబర్ 14 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ అఫీజ ఆధ్వర్యంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ గంభీరావుపేట క్లస్టర్ 70 మంది టీబీ వ్యాధి బాధితులకు ఫుడ్ బాస్కెట్ పంపిణీ చేశారు . టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకొనట కొరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా .అంజల అల్ఫ్రెడ్ పిలుపు మేరకు , పీపుల్స్ హాస్పిటల్ ముస్తాబాద్, డా . శంకర్ గారు 70 మంది క్షయ వ్యాధి గ్రస్తులను న్యూట్రీషన్ ఫుడ్ కొరకు 6 నెలలు పాటు దత్తత తీసుకున్నారు. ఇందులో ప్రతి నెల 600/- విలువ గల పప్పులు, నూనె, పల్లి, గ్రుడ్లు , ప్రోటీన్ పౌడర్ లాంటివి ఇవ్వనున్నట్లు డా . అఫీజ తెలిపారు . ఈ కార్యక్రమంలో టీబి యూనిట్ సూపర్వైజర్ మహిపాల్ ఎస్ టి ఎస్ , టీబి నోడల్ హెచ్ ఈ ఓ భూమయ్య, సి హెచ్ సౌందర్య, హెచ్ ఎస్ వరలక్ష్మి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## కొనరావుపేట గ్రామంలో

# ఉచిత వైద్య శిబిరం

## -సీజనల్ వ్యాధులపై అవగాహన -దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపునకు ప్రత్యేక స్క్రీనింగ్ డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి

**మెట్ పల్లి, అక్టోబర్ 14(జనం సాక్షి )**
మెట్ పల్లి మండలంలోని కొనరావుపేట గ్రామంలో బుధవారం మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో దీర్ఘకాలిక వ్యాధులైన రక్తపోటు, మధుమేహం తదితర నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ గుర్తింపునకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి మాట్లాడుతూ, వాతావరణ మార్పుల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించడం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడడం, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం, సురక్షితమైన తాగునీటిని వినియోగించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. అలాగే, అధిక రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని వివరించారు. వైద్య శిబిరంలో ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో గ్రామ సర్పంచ్ మారు గంగారెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి రాణప్రతాప్ పరంధాములు పాల్గొన్నారు. ఆరోగ్య శాఖ తరపున సిహెచ్వో వెంకటలక్ష్మి,హెచ్ఈవో రమేష్,ఎఎన్ఎమ్, ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించడంలో సహకరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయడం, వ్యాధులను ముందుగానే గుర్తించడం, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి తెలిపారు. ప్రజలు ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరిస్తూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

# ఢిల్లీలో ఎఫ్ సి ఆర్ ఏ సంయుక్త పార్లమెంటరీ కమిటీ

## వాణిజ్య కమిటీ సమావేశాల్లో పాల్గొన్న ఎంపీ అర్వింద్ ధర్మపురి

**నిజామాబాదు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 జనం సాక్షి :**
నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి న్యూఢిల్లీలో అక్టోబర్ 12, 13 తేదీల్లో జరిగిన విదేశీ విరాళాల నియంత్రణ చట్టం సవరణ బిల్లుపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో, అక్టోబర్ 14న నిర్వహించిన వాణిజ్య కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఎఫ్ సి ఆర్ ఏ సవరణ బిల్లుపై సమగ్ర సమీక్ష. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం సవరణ బిల్లును సమగ్రంగా పరిశీలించేందుకు ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో విదేశీ నిధుల స్వీకరణ, వినియోగం, పారదర్శకత, జవాబుదారీ తనం, చట్ట నిబంధనల అమలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. అక్టోబర్ 12, 13 తేదీల్లో జరిగిన ఈ సమావేశాల్లో వివిధ మత, సామాజిక, సేవా సంస్థల ప్రతినిధులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, న్యాయ నిపుణులు, విద్యాసంస్థల ప్రతినిధుల నుంచి కమిటీ అభిప్రాయాలు, సూచనలను స్వీకరించింది. విదేశాల నుంచి అందే నిధులు చట్టబద్ధమైన మార్గాల్లో వినియోగించబడేలా చూడటం, నిధుల వినియోగంలో పారదర్శకతను మరింత పెంపొందించడం, సంబంధిత సంస్థల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ సమర్థవంతమైన చట్టపరమైన వ్యవస్థను రూపొందించడం వంటి అంశాలకు ఈ సమావేశాల్లో ప్రాధాన్యత లభించింది. వాణిజ్య రంగ అభివృద్ధిపై కమిటీ సమావేశం. అక్టోబర్ 14న న్యూఢిల్లీలో జరిగిన వాణిజ్య కమిటీ సమావేశంలో ఎంపీ అర్వింద్ ధర్మపురి పాల్గొన్నారు. దేశ వాణిజ్య రంగ అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, ఎగుమతుల ప్రోత్సాహం, దేశీయ పరిశ్రమలకు మరిన్ని అవకాశాల కల్పన, వాణిజ్య రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు వంటి అంశాలపై పార్లమెంటరీ కమిటీల ద్వారా జరిగే సమీక్షలు, చర్చలు దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైనవి. పార్లమెంటరీ కమిటీల సభ్యుడిగా వివిధ రంగాలకు సంబంధించిన విధానపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలిస్తూ, దేశాభివృద్ధికి దోహదపడే నిర్ణయాల రూపకల్పనలో భాగస్వామ్యం కావడం ద్వారా ఎంపీ అర్వింద్ ధర్మపురి తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

**ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా విధానపరమైన చర్చలు.**
ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విధానాల రూపకల్పనలో పారదర్శకత, జవాబుదారీతనం,




సమర్థవంతమైన అమలు అత్యంత కీలకమని ఎంపీ అర్వింద్ ధర్మపురి పేర్కొన్నారు. పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో పాల్గొంటూ వివిధ రంగాలకు సంబంధించిన సమస్యలు, విధానపరమైన అంశాలపై చర్చల్లో భాగస్వామ్యం కావడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధి, ప్రజా ప్రయోజనాలు, పారదర్శక పాలనకు దోహదపడే విధానాల రూపకల్పనలో పార్లమెంటరీ కమిటీల పాత్ర కీలకమని ఈ సమావేశాలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి.

# మోదీ 25ఏళ్ల పాలనలో అభివృద్ధి దిశగా భారత్

**○కేంద్ర పథకాలతో కోట్ల మందికి లబ్ధి**

**○ఛాయ్ పే చర్చ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్**




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 14 జనం సాక్షి:** ఇందూరు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ప్రపంచంలో విశ్వ గురువుగా నిలువస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా రాజకీయ జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రద్ధానంద్ గంజిలో బుధవారం " చాయ్ మిలన్ ఏ మోదీ జీ 25" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా 12 ఏళ్ల దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ఎనలేని ప్రజాసేవ చేస్తున్నారని గుర్తు చేశారు. అనేక పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చి రైతులు, మహిళలు, పేద కుటుంబాలు, వృద్ధులు, విద్యార్థులు, చిరు వ్యాపారులకు అండగా నిలుస్తున్నారన్నారు. వైద్యం, ఇల్లు, బ్యాంకింగ్, ఆహార భద్రత వంటి రంగాల్లో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. జన్ధన్ యోజన ఉజ్వల యోజన కిసాన్ సామాన్ నిధి ఆయుష్మాన్ భారత్ ఆవాస్ యోజన గరీబ్ కళ్యాణ్ అన్న యోజన జల్జీవన్ మిషన్ తదితర పథకాలతో కోట్ల మంది లబ్ధిపొందుతున్నారన్నారు. 2014 తర్వాత జాతీయ రహదారులు, రైల్వే, ఆసుపత్రులు, అంతరిక్షం, వైమానిక, సైనిక రంగాల్లో ఎన్నో రెట్ల వృద్ధి జరిగిందన్నారు. భారతదేశ జిడిపి 10వ స్థానం నుంచి ఏకంగా 4వ స్థానంకి ఎగబాకడం కేవలం మోదీ వల్లనే సాధ్యమైందని చెప్పారు. అనంతరం ఇందూరు ఛాయ్ వాలా మాదాసు స్వామి యాదవ్ మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమైన నాయకుడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని కొనియాడారు. నిరుపేద తల్లి కడుపున పుట్టి రైలులో చాయ్ విక్రయిస్తూ ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు. 25 సంవత్సరాల ఈ ప్రజా రాజకీయ జీవితం రాబోయే తరాలకు మార్గదర్శనం వంటిదన్నారు. తన కుటుంబ మూలాలు కూడా చాయ్ అమ్మిన కుటుంబానికి చెందినవి కావడం పట్ల ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు శ్యామ్, కార్పొరేటర్లు బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి మురళి, నిజామాబాద్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ కిషోర్ , గుమస్తా సంఘం అధ్యక్షులు బాలు, దడువై సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, హమాలీ సంఘం అధ్యక్షులు అంజయ్య యాదవ్, పైట వెంకటేశం, ఆగమయ్య, తదితరులు పాల్గొన్నారు.



## భిక్కనూరు దాసనమ్మ కుంటలో అడుగంటిన జలపాతం

**బతుకమ్మ పండుగ వేళ నిమజ్జనం భూమి పైనే**

**భిక్కనూరు అక్టోబర్ 14 (జనంసాక్షి):** భిక్కనూరు మండల కేంద్రంలో ఈసారి వర్షభావం తక్కువ ఉండడంతో కుంటలలో చెరువులలో చేరిచేరినా వర్షపు నీరుతో నీరులేని కుంటలను చూస్తూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండగ వేల చెరువులు కుంటలు ఎండిపోవడంతో దాసనమ్మకుంట చుక్కనీరు లేక అడుగంటి పోవడంతో. ప్రతిఏడాది బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలలు పాడుతూ సాంప్రదాయ బద్ధంగా వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.వచ్చే ఆదివారంతో చివరిరోజు సద్దుల బతుకమ్మ పండగ వేల చెరువులో భూమిపైన నిమజ్జనం చేసే పరిస్థితి ఉండటంతో మహిళలు సాంప్రదాయ పండుగలకు బతుకమ్మలను కుంటలో నీరు లేకపోవడంతో నిమజ్జనానికి అనువైన ప్రదేశం కోసం వెతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఈపరిస్థితుల వల్ల బతుకమ్మ పండుగకు మహిళల ఆనందానికి ఇలాంటి పండగ వేల సమయంలో నిమజ్జనానికి నీరు అందుబాటులో లేకపోవడంతో ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది.దాసనమ్మ కుంటలో నీరు లేక విలవిల బోతున్న కుంటల పరిస్థితిని చూస్తుంటే నీటి వనరుల ప్రాధాన్యతను మరోసారి గుర్తు చేస్తుంది. దీనిపై అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిందిగా ప్రజలు మహిళలు కోరుచున్నారు.

## ఎడపల్లిలో చోరీకి గురైన మూడు గేదెలు

**ఎడపల్లి, అక్టోబర్ 14 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో మూడు గేదెలు చోరీకి గురి అయినట్లు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ బుధవారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఎడపల్లి గ్రామానికి చెందిన యాసాడ రాజ్ కుమార్ కు చెందిన రెండు ముర్రే జాతి గేదలు, కంజర్ సుదర్శన్ కు చెందిన ఒక ముర్రే జాతి గేదెను మంగళవారం రాత్రి గుర్తుతెలియ వ్యక్తులు దొంగిలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై రమ వివరించారు.




## మాదాపూర్ లో ఉచిత హెల్త్ క్యాంప్

**ప్రారంభించిన సర్పంచ్ మాదరి శ్రీనివాస్**

**గన్నేరువరం, అక్టోబర్ 14 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలోని మాదాపూర్ గ్రామంలో మెడికవర్ హాస్పిటల్స్, కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును గ్రామ సర్పంచ్ మాదరి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కరీంనగర్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే స్తోమత లేని పేద ప్రజలకు ఈ ఉచిత హెల్త్ క్యాంప్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ క్యాంపును ఏర్పాటు చేసిన మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ మార్కెటింగ్ హెడ్ గుర్రం కిరణ్ కుమార్, మార్కెటింగ్ విభాగం కోట కరుణాకర్, విద్యాసాగర్ మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 125 మంది గ్రామ ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి వైద్యులు తగు ఆరోగ్య సూచనలు అందించారు.ఈకార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కళ్లెం అనిత, పంచాయతీ పాలకవర్గ సభ్యులు నౌండ్ల రామచంద్రం, భూపెల్లి రమేష్, మాడుగుల కరుణాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావం..

**యాసంగిలో వరికి బదులు ఆరుతడి పంటలే మేలు!**

**వజ్జేపల్లి తండాలో పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి**

**సదాశివనగర్ అక్టోబర్ 14 (జనంసాక్షి):** సదాశివనగర్ మండలం వజ్జేపల్లి తండా గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి బుధవారం పంటలను పరిశీలించారు. వరి, పత్తి పంటల్లో చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. రాబోయే యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు.

**ఆరుతడి పంటల సాగుతో నీటి ఆదా**

యాసంగిలో తక్కువ నీటితో సాగయ్యే జొన్న, శనగ, కుసుమ, పెసర, మినుము, సజ్జ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. మధ్యస్థ నీటి వసతి ఉన్న రైతులు ప్రొద్దుతిరుగుడు, మొక్కజొన్న, వేరుశనగ, నువ్వుల సాగుపై దృష్టి సారించాలన్నారు.



**నీటి వసతిని బట్టి పంటల ఎంపిక**

పుష్కలమైన నీటి వసతితో పాటు మార్కెట్ సౌకర్యం ఉన్న రైతులు కూరగాయల సాగు చేపట్టవచ్చని తెలిపారు. నీటి లభ్యత, నేల స్వభావం, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టి నీటి వనరులను పొదుపుగా సూచించారు.

## కాంస్య పతకం సాధించిన గురుకుల విద్యార్థినిలు



**మల్యాల అక్టోబర్ 14 (జనం సాక్షి)** మల్యాల మండలం తాటిపెల్లి గురుకుల పాఠశాలకు చెందిన ఆర్.కమలిని,గీతిక (10వ) విద్యార్థినిలు అక్టోబర్ 11 వ తేదీ నుంచి 13 వ తేదీ వరకు సిద్దిపేట లో జరిగిన రాష్ట్ర స్థాయి పాఠశాలల యోగా పోటీల్లో అండర్ 17 బాలికల విభాగంలో ఆర్టిస్టిక్ పెయిర్ కేటగిరీ లో కాంస్య పతకాన్ని సాధించినట్లు ప్రిన్సిపాల్ మానస, పి.ఇ.టి.బి.మధులిక ప్రకటనలో తెలిపారు.

## సమన్వయంతో స్పందించి.. నిండు ప్రాణాన్ని కాపాడిన పోలీసులు

**డయల్ 112 సమాచారంతో ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న దేవునిపల్లి, రామారెడ్డి పోలీసులు**

**పోలీసుల సమయస్ఫూర్తిని అభినందించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (జనంసాక్షి)** ఆపదలో ఉన్న వ్యక్తికి సకాలంలో స్పందించి, సమయస్ఫూర్తితో వ్యవహరించి నిండు ప్రాణాన్ని కాపాడిన దేవునిపల్లి, రామారెడ్డి పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. వ్యక్తిగత సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురై రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యకు యత్నిస్తున్న వ్యక్తిని పోలీసులు సమన్వయంతో వ్యవహరించి కాపాడారు. బాధితుడికి ఫోన్‌లోనే ధైర్యం చెబుతూ, అతని ఆచూకీని గుర్తించి సురక్షితంగా ఇంటికి చేర్చారు.కామారెడ్డి జిల్లా పోసానిపేట్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వ్యక్తిగత సమస్యల కారణంగా తీవ్ర ఆందోళనకు గురై, అడ్లూరు శివారులోని రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు డయల్ 112కు సమాచారం అందింది. వెంటనే స్పందించిన దేవునిపల్లి పోలీస్ సిబ్బంది పీసీ రమేష్, హెచ్‌జీ భూపతి బాధితుడికి ఫోన్ చేసి నిరంతరం మాట్లాడారు. అధైర్యపడ వద్దని ధైర్యం చెబుతూ ఆత్మహత్య ఆలోచనను విరమించుకునేలా ప్రయత్నించారు.అదే సమయంలో రామారెడ్డి పెట్రోల్ కార్ ఏఎస్ఐ పందరి గౌడ్‌తో సమన్వయం చేసుకుంటూ సాంకేతిక సమాచారం ఆధారంగా బాధితుడు ఉన్న ప్రాంతాన్ని గుర్తించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతడిని ఆత్మహత్యాయత్నం నుంచి విరమింపజేసి, రామారెడ్డి పెట్రోల్ కార్ సిబ్బంది సహకారంతో సురక్షితంగా ఇంటికి తీసుకెళ్లి కుటుంబ సభ్యులకు అప్పగించారు.




**పోలీసుల సేవలకు ఎస్పీ అభినందనలు**

ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడేందుకు సకాలంలో స్పందించి సమన్వయంతో పనిచేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల భద్రతతో పాటు ఆపదలో ఉన్నవారికి తక్షణ సహాయం అందించడంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

**జీవితం ఎంతో విలువైనది: ఎస్పీ రాజేష్ చంద్ర**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జీవితం ఎంతో విలువైనదని, వ్యక్తిగత సమస్యలు, ఒత్తిళ్లు ఎదురైనప్పుడు కుంగిపోకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆత్మీయులతో తమ బాధను పంచుకోవాలని సూచించారు. ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తమ చుట్టూ ఎవరైనా ఆత్మహత్య ఆలోచనలతో బాధపడుతున్నట్లు గుర్తిస్తే వారికి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు తక్షణ సహాయం కోసం డయల్ 112కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమము పోలీస్ కమిషనర్ వెల్లడి

**అక్టోబర్ 21 నుండి 31 వరకు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ సంస్మరణ కార్యక్రమాలు**

**విద్యార్థిన విద్యార్థులకు వ్యాసరచన,షార్ట్ ఫిలిం మరియు ఫోటోగ్రఫీ పోటీలు**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 జనం సాక్షి:** నిజామాబాద్ పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వహణలో భాగంగా త్యాగం చేయడం జరిగిందని,వారి త్యాగం వలననే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదని ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని,వారి త్యాగలను గుర్తు చేసుకోవడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశాల మెరకు ఈనెల 21 నుండి 31 వరకు నిజామాబాద్ కమిషనరేటులోని నిజామాబాద్ , ఆర్మూర్,బోధన్ డివిజన్ ల పరిధిలలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ఈ దిగువ తెలియజేయబడిన తేదీల ప్రకారము కార్యక్రమాల నిర్వహణ నిర్వహించడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేయడం జరిగింది. ఈ నెల 20 న జనరద్దీ గల ప్రదేశాలలో, ఆర్.టి.సి బస్టాండ్లలో, రైల్వే స్టేషన్స్ యందు బ్యానర్స్ , హోర్డింగ్స్ , పోస్టర్ లు ఏర్పాటు చేయడం. 21 న అమరవీరుల దినోత్సవ కార్యక్రమం పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు ఉదయం 8 గంటలకు నిర్వహణ.

22 న అమరవీరుల కుటుంబాలను పరామర్శించడం నిజామాబాద్ డివిజన్ లో మాత్రనీ, 23 న షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు,పోలీస్ అమరవీరుల త్యాగాలు , పోలీసుల విధులు , ప్రతిభ , ప్రజల రక్షణ వంటి అంశాలపై యువత , ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు షార్ట్ ఫిల్మ్ , ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొనేవారు మూడు ఫోటోలు , మూడు నిమిషాలకు మించని షార్ట్ ఫిల్మ్‌ను సమర్పించాలి. ఫోటోలు 108 అంగుళాల పరిమాణంలో ఉండాలి. షార్ట్ ఫిల్మ్‌ను పూర్తి వివరాలతో పెన్‌డ్రైవ్‌లో అందజేయాలి. జిల్లాస్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ షార్ట్ ఫిల్మ్‌లు , ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీలకు డీజీపీ కార్యాలయం , హైదరాబాద్‌కు పంపించనున్నారు. ఆసక్తి గల వారు తమ ఎంట్రీలను అక్టోబర్ 23వ తేదీ సాయంత్రంలోగా పోలీస్ పి.ఆర్.ఓ కి అందజేయాలి. 24 న అమరవీరుల కుటుంబాలను పరామర్శించడం ఆర్మూర్ , బోధన్ డివిజన్ ల లో మాత్రం,25 న సైకిల్ ర్యాలీ మరియు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ (డిచ్ పల్లి నుండి పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు )26 న వ్యాస రచన పోటీలు (తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలో )క్యాటగిరి 1 లో కానిస్టేబుల్ నుండి ఎ.ఎస్.ఐ వరకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుండి ఎటువంటి సేవలను ఆశిస్తారు. క్యాటగిరి 2 లో ఎస్.ఐ నుండి ఆ పై స్థాయి వరకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి.పౌరుల మన్ననలు పొందడానికి పోలీసులు చేయవలసిన కృషి.27 న నిజామాబాద్ డివిజన్ లో కొన్ని కాలనీలలో , కొన్ని గ్రామాలలో ప్రజలకు ఎమి అవసరమో వాటిని గుర్తించడం.28 న ఆర్మూర్ మరియు బోధన్ డివిజన్ లో కొన్ని కాలనీలలో, కొన్ని గ్రామాలలో ప్రజలకు ఎమి అవసరమో వాటిని గుర్తించడం.28 న 12వ తరగతి వరకు చదుతున్న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ( తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ లో) విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఆన్లైన్ లో,సైబర్ నేరాల నివారణలో పోలీస్ – పౌరుల యొక్క పాత్ర,డ్రగ్స్ నిర్వహణ నివారణలో పోలీస్ పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు.డిగ్రీ మరియు ఉన్నత విద్య అభ్యసిస్తున్నటువంటి విద్యార్థులకు ఈ దిగువ తెలుపబడిన అంశాలపై వ్యాస రచన పోటీలు నిర్వహించనున్నారు.సోషల్ మీడియా దుర్వినియోగాన్ని



అరికట్టడంలో పోలీస్ పాత్ర, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రం గా తీర్చిదిద్దడంలో నా పాత్ర,29 న పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు రక్తదాన శిబిరం కార్యక్రమం.30 న ఆన్లైన్ ద్వారా ఓపెన్ హౌజ్ కార్యక్రమాలు నిర్వహణ. 31 న క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం గాంధీ చౌక్ నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# 12వ బెటాలియన్ ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీస్ కమిషనర్**

**550 మంది ఎన్‌సీసీ క్యాడెట్లకు శిక్షణ**

**యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యం**

**డ్రగ్స్ నియంత్రణ మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తం తప్పనిసరి**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 జనంసాక్షి:** 12వ బెటాలియన్ ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్), నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక శిక్షణ శిబిరం అక్టోబర్ 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిజామాబాద్‌లోని సీటీసీ (అఅ)లో కొనసాగుతోంది.

ఈ శిక్షణ శిబిరంలో మొత్తం 550 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొంటుండగా,వారికి వివిధ అంశాల్లో శిక్షణ అందిస్తున్నారు. ఈ శిబిరంలో భాగంగా బుధవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాడెట్లను ఉద్దేశించి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ , సమయపాలన , బాధ్యతాయుత ప్రవర్తన , నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని , యువత సరైన విలువలతో ఎదిగినప్పుడే సమాజం , దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని పేర్కొన్నారు. యువతలో క్రమశిక్షణ , నాయకత్వ లక్షణాల అభివృద్ధికి ఎన్‌సీసీ దోహదం , ఎన్‌సీసీ శిక్షణ అనేది కేవలం శారీరక దృఢత్వానికి మాత్రమే పరిమితం కాకుండా , యువతలో మానసిక స్థైర్యం , ఆత్మవిశ్వాసం , క్రమశిక్షణ , ఐకమత్యం , నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించే సమగ్ర శిక్షణ కార్యక్రమమని ఈ సందర్భంగా వివరించారు. బృంద స్ఫూర్తితో పనిచేయడం , కష్టసమయాల్లో ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడం , ఇతరులకు సహాయపడటం , సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడం వంటి లక్షణాలు ప్రతి విద్యార్థికి అవసరమని సూచించారు. దేశసేవ , సామాజిక బాధ్యతపై అవగాహన ఎన్‌సీసీ క్యాడెట్లు శిక్షణ సమయంలో నేర్చుకునే క్రమశిక్షణ , సేవాభావం , దేశభక్తి వంటి విలువలను తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ , ప్రజలకు సహాయం చేయడం , విపత్తుల సమయంలో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం వంటి అంశాల్లో యువత బాధ్యతాయుత పాత్ర పోషించాలని తెలిపారు. విద్యతో పాటు నైతిక విలువలు , సామాజిక స్పృహ కలిగి ఉన్నప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో సమర్థవంతమైన పౌరులుగా ఎదగగలరని పేర్కొన్నారు. యువత ఎల్లప్పుడూ డ్రగ్స్ కు దూరంగా ఉండాలని వారి వారి గ్రామాలలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని , ఈ సైబర్ నేరాల పట్ల తమ బంధుమిత్రులను కూడా అప్రమత్తంగా ఉండాలని తెలియజేయాలని తెలిపారు.

**550 మంది క్యాడెట్లకు శిక్షణ**

అక్టోబర్ 9 నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ వార్షిక శిక్షణ శిబిరంలో 550 మంది క్యాడెట్లకు శిక్షణ అందిస్తున్నారు. ఇటువంటి శిబిరాలు యువతలో క్రమశిక్షణతో పాటు దేశసేవ పట్ల నిబద్ధతను పెంపొందించడానికి, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడానికి దోహదపడతాయి. ఈ కార్యక్రమంలో 12వ బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి విష్ణు పి. నాయర్ , సుబేదార్ మేజర్ రచ్‌పాల్ సింగ్ , సీటీసీ ఏసీపీ రాజశేఖర్ , బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లు , బోధన్ రూరల్ సి ఐ విజయ్ బాబు , సి.టి.సి ఎస్.ఐ వరప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**శ్రీ మహా చండీ యాగంలో పాల్గొన్న సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి**

**ముస్తాబాద్ అక్టోబర్ 14 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండల పట్టణ కేంద్రంలో శివాకేశవ ఆలయంలో. శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవల్లో బాగంగా శ్రీ మహా చండి అవతారంలో ఉన్న శ్రీ దుర్గమాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాట్లాడుతూ మండలంలో రైతులందరూ సుఖశాంతులతో ఉండాలి వ్యవసాయ రంగంలో రైతులకు వడ్లు బాగా పండి లాభాల బాటలో ఉండాలి అని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కంచం నర్సింలు, దొరగొల్ల బాలయ్య, తాళ్ల రాజు, బండారి సతయ్య, అమ్మ వారిని దర్శనం చేసుకోవడం జరిగింది.

## వేసవి కాలం నాటికి నగరంలో పైపులైన్ల ద్వారా మంచినీటి సరఫరా

**- రామగుండం నగరపలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి..**

**గోదావరిఖని, జనంసాక్షి :**

వచ్చే వేసవి కాలం నాటికి నగరంలో పైప్ లైన్ల ద్వారా నిరాటంకంగా రక్షిత మంచి నీరు సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం నగర మేయర్ తెలిపారు . పదమూడు లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఉపరితల జలాశయ నిర్మాణానికి సంబంధించి భూమి తవ్వకాల పనులను ప్రొక్లయిన్ యంత్రానికి కొబ్బరి కాయ కొట్టి బుధవారం ఏడవ డివిజన్ పవర్ హౌస్ కాలనీ లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ చొరవతో మంజూరైన అర్బన్‌న్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ రూ 88 కోట్లతో నగరంలో వాటర్ సప్లయ్ ఇంప్రూవ్ మెంట్ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కొత్త ట్యాంకుల నిర్మాణంతో పాటు అన్ సర్వ్ డ్ ప్రాంతాలకు నీటి సరఫరా చేయడానికి కొత్త పైప్ లైన్ ల నిర్మాణానికి కూడా శ్రీకారం చూడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో నాయకులు వెగోళపు శ్రీనివాస్ గౌడ్ , వంగ శ్రీనివాస్ గౌడ్ , నగర పాలక సంస్థ ఇంచార్జ్ ఎ సి పి నవీన్ , ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# బీజేపీ 8వ కాలనీ లేబర్ సెల్ కన్వీనర్‌గా కంచర్ల రాజేశం నియామకం

**8వ కాలనీ (జనంసాక్షి)అక్టోబర్ 14:** బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి సూచనల మేరకు, బీజేపీ లేబర్ సెల్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ తడగొండ నర్సయ్య ఆధ్వర్యంలో కంచర్ల రాజేశంను 8వ కాలనీ లేబర్ సెల్ కన్వీనర్‌గా నియమించారు. ఈ మేరకు లేబర్ సెల్ జిల్లా కో-కన్వీనర్ ఎల్తూరి రాజయ్య,



8వ కాలనీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ చేతుల మీదుగా రాజేశంకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 8వ కాలనీ మండల ప్రధాన కార్యదర్శి ఆకుల కుమార్ గౌడ్, లేబర్ సెల్ జనగామ మండల కన్వీనర్ బియ్యాల మహేందర్, లక్ష్మీనగర్ మండల కన్వీనర్ వీరబోయిన శ్రీనివాస్ యాదవ్, తిలక్ నగర్ మండల కన్వీనర్ జక్కుల ప్రవీణ్, ఎన్టీపీసీ మండల కన్వీనర్ ఎరుకొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.